ఆకట్టుకున్న కళాజాత

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధి లోని నాలుగరోడ్ల కూడలిలో హెచ్ఐవి ఎయిడ్స్ గురించి నిర్వహించిన కళాజాత ఆకట్టుకుంది. ప్రజల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ వంటి వ్యాధులపై అవగాహన కళాకారులు అవగాహన కల్పించారు. కళాజాత బృందం చేత ప్రజల్లో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల పూర్తిస్థాయిలో కళాజాత బృందం వారు వారి డ్రప్పు వాయిద్యాలత మరియు వారి పాటలతో మ్యాజిక్ షోల ద్వార వీధి నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆలపించిన గేయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. హెచ్ఐవి రాకుండా ఎలా ఉండాలి ఏం చేయాలి అనే కార్యక్రమాలను కళాజాత బృందం వారు ప్రజలకు చాలా చక్కగా వివరించారు ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ ఆంజనేయులు, సిడిఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ వల్లి అలాగే సీడీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 50 గొర్రె పిల్లల మృతి

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరులోని ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా ఉన్న పొలాలలో సోమవారం సాయంత్రం మండ లంలోని ఉప్పరపల్లె గ్రామానికి చెందిన పంగ ఈశ్వరయ్య, ఎల్లయ్య, ఆదినారాయణలకు చెందిన 50 గొర్రె పిల్లలు కుక్కల దాడిలో మరణించాయి. ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా ఉన్న పొలాల్లో కంచ ఏర్పాటు చేసి అక్కడ గొర్రె పిల్లలను వదలి పక్క పొలాలలో గొర్రెలను మేపుకుంటూ ఉండగా సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కుక్కలు గొర్రె పిల్లల మంద పై దాడి చేయడంతో 50 గొర్రె పిల్లలు మృతి చెందడం జరిగింది ఎంపీపీ సురేష్ యాదవ్ తెలిపారు. అలాగే మరికొన్ని గొర్రె పిల్లలు గాయపడడంతో వాటికి గ్రామ సచివాలయ వెటర్నరీ డాక్టర్లు చికిత్స చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, అక్కడి వెళ్లి గొర్రె పిల్లలను పరిశీలించడం జరిగిందన్నారు. కాగా కుక్కల దాడిలో గొర్రె పిల్లలు ఛిద్రంగా పడి ఉండడం చూసి వెంటనే, జెడి శారదమ్మకు, వెటర్నరీ డాక్టర్ ఉపేంద్రలకు ఫోన్లో సమాచారం అందించారు. గొర్రెల పైనే జీవనం సాగిస్తున్న వీరికి అధికారులు సహాయం చేయాలని కోరారు. కుక్కల దాడిలో 50 కి పైగా గొర్రె పిల్లలు చనిపోవడం, మరికొన్ని గాయపడటంతో గొర్రెల రైతులు తీవ్ర ఆవేదన పడ్డారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు.

జ్ఞాన లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-జమ్మలమడుగు: వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు పట్టణం లోని నాగుల కట్ట వీధిలో శ్రీ జ్ఞాన లింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తిక సోమవారం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి శ్రీ జ్ఞాన లింగేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహిం చారు. కార్తీకమాసం సోమవారం సందర్భంగా మహిళలు తెల్లవారు జామున నుంచే కార్తీక దీపాలు వెలిగించి జ్ఞాన లింగేశ్వర స్వామిని వేడుకున్నారు. ఉదయం 11న గంటలకు శ్రీ జ్ఞాన లింగేశ్వర స్వామి వారికి అన్నాభిషేకము, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పోరెడ్డి మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

జాతీయ క్రీడల్లో కడప విజేతలకు సన్మానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎల్ఐసి కడప ఉద్యోగులు ఎమ్డీ. అష్ఫాఖ్ హుస్సేన్, ఆర్. శ్రీధర్‌ల క్రీడా ప్రతిభ ప్రశంసనీ యమని ఉద్యోగుల సంఘం కడప డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అవధానం శ్రీనివాస్, రఘునాథరెడ్డి అన్నారు. నవంబర్ 15 నుండి 18 వరకు భోపాల్ లో ఎల్ఐసి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ క్రీడల్లో వాలీబాల్ విభాగం లో కాంస్య పథకం అష్ఫాఖ్ ను, చెస్ లో స్వర్ణ పథకం సాధించిన శ్రీధర్ ను ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించిన సందర్భంగా వారు మాట్లాడుతూ, అష్ఫాఖ్ ఆంధ్ర-కర్ణాటక-తెలంగాణ రాష్ట్రాల సౌత్ సెంట్రల్ జోన్ టీమ్‌లో ఒకరిగా వాలీబాల్ క్రీడల్లో పాల్గొని, టీం ఛాంపియన్షిప్ సాధించి గోల్డ్ మెడల్ పొందారని అన్నారు. వారు తమ సంస్థలో పనిచేయడం తమకు గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు అష్ఫాఖ్ హుస్సేన్, శ్రీధర్‌లు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు, ఎల్ఐసి సంస్థ అందించిన సహకారం వల్లే తాము ఈ విజయాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమీనా పర్వీన్, అక్బర్ బాషా, రఘు, లీలా లక్ష్మి, మోసెస్, అయ్యవారు రెడ్డి, నజీర్, కుమార్, శ్రీకృష్ణ, పద్మజ, అహ్మద్‌బాషా, వేణు, నరసయ్య, సుబ్బారెడ్డి, చంద్ర పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి : సీఐ, ఎస్ఐ

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : వాహనాలు తోలే ప్రతి వాహన చోద కుడు తూచ తప్ప కుండా నియమ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదం జరగదని ప్రయాణాలు సురక్షితంగా జరుగుతాయని ఒంటిమిట్ట సీఐ పురుషోత్తమరాజు, ఎస్ఐ మధుసూదన్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఒంటి మిట్టలోని కోదండరామాలయం వెనుకభాగాన లారీ, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ వాహనం తోలే చోదకులు బండి రోడ్డుకు అడ్డంగా మళ్లుకోవడం, సిగ్నల్‌వేయకుండా మళ్లడం అలాంటి పొరపాట్లు చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతి ఒక వాహనం తోలే డ్రైవర్ ప్రమా దాలు జరగకుండా నివారణకు కృషిచేయాలని అప్పుడే ప్రయాణీకులు సురక్షితంగా వారిళ్లకు చేరుతారని మీరు కరెక్టుగా తోలినా అవతలి వారు కూడా కరెక్టుగా తోలాలని మీరు కరెక్టుగా తోలి అవతలి వారు రాంగ్ తోలినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అందుకు ఎవరు ఏ పక్క పోవాలో ఆ పక్కనే పోవాలి రోడ్డుకు అడ్డంగా కానీ రోడ్డుకు వాహనాలు పార్కింగ్ చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ హర్ష, హెడ్‌కానిస్టేబల్ నారాయణ, కానిస్టేబుల్ రెడ్డి, సుబ్బరాయుడు, హోంగార్డు రాజా, సుబ్బయ్య పాల్గొన్నారు.

గండికోట నుండి యర్రగుంట్లకు తాగునీరు

రూ.109.34కోట్లతో టెండర్లు- మూడు ఓవర్‌హెడ్ ట్యాంకులు పనులు ప్రారంభానికి సన్నాహాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల పురప్రజల మంచి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా రూ.109.34కోట్లతో పనులు ప్రారంభం కానున్నాయి. ఏఐఐబి (ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎన్విస్టిమెంట్ బ్యాంకు) ఈ మొత్తాన్ని మంజూరుచేసింది. పనులలో భాగంగా పట్టణంలో మూడు చోట్ల ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపడతారు. కొట్టంబడి ప్రాంగణంలో 10లక్షల లీటర్ల నిల్వ సామర్థ్యం ప్రకాశ్‌నగర్ ప్రాంతంలో 6లక్షల50వేలు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో 7లక్షల 50వేలు లీటర్ల నిల్వ సామర్థ్యంతో కూడిన ఈఎల్ఎస్ఆర్ (ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్లు) నిర్మించనున్నారు. ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణానికి 250, 200, 150 డయామీటర్ల వెడల్పు సామర్థ్యం కలిగిన హెచ్‌డీపీఈ పైపులను వినియోగించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా పట్టణంలోని అన్ని ప్రాంతాలలో మొత్తంగా కొత్త పైపులైన్ ఏర్పాటు చేయనున్నారు. ప్రజలకు 24 గంటలు నీటి సౌకర్యం కల్పించనున్నారు. పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయింది. మరో 20 రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా మున్సిపల్ యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డితో సోమవారం కమీషనర్ జగన్నా థ్ భేటీ అయి పనుల ప్రారంభంపై చర్చించారు. ఈ నీటి ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తయ్యే లా చర్యల కోసం సంబందిత అధికారులతో స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి చర్చించారు.

నేడు రాజీవనంలో ట్యాంకు ప్రారంభం: రాజీవనం ప్రాంతంలో 4లక్షల లీటర్ల సామర్థ్యం తో నూతనంగా నిర్మించిన మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకును మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పురపాలిక అధికారులు పూర్తి చేశారు. ప్రస్తుతం పెన్నానది నుండి ఈ ట్యాంకుకు నీరు చేరుతోంది. అయితే మెగా మంచినీటి సరఫరా ప్రాజెక్టు పనులు పూర్తయిన పిదప ఈ ట్యాంకును కూడా గండికోట నీటితో అనుసంధానిస్తారు. ఇదిలా ఉండగా 109.34కోట్లతో చేపడుతున్న పనుల ద్వారా పురపాలికకు విద్యుత్ బిల్లుల ఖర్చు కూడా తగ్గనుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి సంపుల అవసరం లేదని అధికారులు గుర్తుచేస్తున్నారు.నేరుగా పంపింగ్ ద్వారా ఓవర్‌హెడ్ ట్యాంకులకు నీటిని సరఫరా చేయనున్నారు. ఈ కారణంగానే విద్యుత్ బిల్లుల ఖర్చు సమస్య ఉత్పన్నం కాదని పురపాలిక అధికారులు వివరిస్తున్నారు.

యువతకు స్వయం ఉపాధికి రుణాలివ్వాలని వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప కలెక్టరేట్ ముందు తెలుగు యువత రాష్ట్ర, పార్లమెంట్, అసెంబ్లీ కమిటీ సభ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.కె. చౌదరి, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర నాథ్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతు నాగరాజు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జియా ఉద్దిన్ నాయకుల ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధికి కార్పోరేషన్ల ద్వారా రుణాలివ్వాలి, బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి, జిల్లాల వారీగా పారిశ్రామిక క్యారిడార్ ఏర్పాటు చేయాలి, తదితర డిమాండ్లతో నిరసన తెలిపి, తదనంతరం కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రము ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.కె. చౌదరి, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర నాథ్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతు నాగరాజు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జియా ఉద్దిన్, రాష్ట్ర యువత కార్యదర్శి కర్నాటి చంద్రఓబుల్ రెడ్డి, ఐటిడిపి నరసింహ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, కడప పార్లమెంట్ తెలుగు యువత సభ్యులు రహిమాన్, విశ్వనాథ్ యాదవ్, ఆంజనేయులు, ప్రకాష్ నగర్ ఉదయ్ కుమార్, బాలకృష్ణ, నవీన్, సుబ్బారాయుడు, తెలుగు యువత పాల్గొన్నారు.

పరిమళజ్యోతికి సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం ప్రదానం

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్.జి.టి.గా విధులు నిర్వహిస్తున్న బి. పరిమళజ్యోతికి తెలంగాణ హైకోర్టు జడ్జిజస్టిస్. యస్. నంద, తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ ఛైర్మన్ డాక్టర్ చంద్రయ్యల చేతులమీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేశారు. ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య కళానిలయంలో జాతీయ వినియోగ దారుల మండలి అధ్యక్షులు మందడి కృష్ణారెడ్డి అధ్యక్షతన భారతదేశ వ్యాప్తంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన సేవామూర్తులకు ప్రతిభాపురస్కారాలు, బహుమతులు ప్రముఖుల చేతులమీదుగా అందజేశారు. పరిమళజ్యోతి విద్య, సామాజిక రంగాలలో చేస్తున్న కృషిని గుర్తిం చిన ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమి నిర్వాహకులు ఆమెను జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికచేశారు. ఈ కార్య క్రమంలో కూచిపూడి నాట్యగురువు కళారత్న శ్రీమతి ఎస్.పి. భారతి, ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ ఆవులప్ప, ప్రముఖ సంఖ్యాశాస్త్రం నిపుణులు దైవజ్ఞ శర్మ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పురస్కార గ్రహీతలు నిర్వాహకులు పాల్గొన్నారు. పరిమళజ్యోతికి జాతీయస్థాయి పురస్కారం రావడంపైరాష్ట్రపతి అవార్డుగ్రహీత దాదాపీర్ ,ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు, తెలుగుపండిట్ తిరుపేలయ్య, ఉపాధ్యాయ బృందంహర్షం వ్యక్తంచేశారు.

సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం రావాలి : భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దేవగుడి భూపేష్ సుబ్బరామిరెడ్డి జమ్మల మడుగు మండలం దానవుల పాడు పంచాయతీ పరిధిలోని, శేషారెడ్డి పల్లె గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా ఆ గ్రామ రామాలయమును సంద ర్శించి పూజ చేసి టెంకాయ కొట్టిన అనంతరం ఆ గ్రామంలోని ప్రతి ఇంటికి యువకులు, మహిళలు, నాయకులతో కలిసి వెళ్లి వైసీపీ అరాచకాలను, విస్మరించిన హామీలను వివరించారు. సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం రావాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి వేయించి జమ్మలమడుగులో తనను ఎమ్మెల్యే గాను, చంద్రబాబుని ముఖ్య మంత్రిగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, కిరణ్ రాయల్, చిన్న గురువి రెడ్డి ,గురు శేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వెంకటరెడ్డి, పుల్లారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, ముని రెడ్డి, పెద్ద ఓబుల్ రెడ్డి, గురుశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సరస్వతి,సురేష్, అనిల్, స్వరూప్, సత్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో బెస్తలకు చీకటి రోజులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టీడీపీ హయాంలో బెస్తల అభ్యున్నతి కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగు నింపారని... ఏ ముహూ ర్తాన జగన్ సీఎం అయ్యారో గాని బెస్తలకు సంక్షేమ పథకాలు లేక వారికి చీకటి రోజులు తీసుకొచ్చారని టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ ప్రభుత్వాన్ని విమర్శించారు. సోమవారం టీడీపీ ఆఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాంప్రసాద్ మాట్లాడు తూ నవంబర్ 21వ తేదీన జరిగే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని కూడా నామమంత్రంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించి బెస్తలను అవమాన పరిచిందన్నారు. అవగాహన రాహిత్యంతో ఆర్భాటంగా హబ్, ఆంధ్ర ఫిష్ అంటూ విఫలమయ్యారని, అందుకు నిదర్శనం సీఎం సొంత నియోజక వర్గం పులివెందులేనని మండిపడ్డారు. పథకాలు నిల్... ప్రచారంలో ఫుల్ గా జగన్ రెడ్డి పాలన సాగుతోందని బెస్తలకు టీడీపీ చంద్రబాబు, కొల్లు రవీంద్రలతోనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మానా చంద్ర శేఖర్, ఆవుల వెంకటేష్, పిల్లి సూరి, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను ఆక్రమిస్తే జైలుశిక్ష

విశాలాంధ్ర-పులివెందుల: పిఓటి చట్టం 1977 ప్రకారం అసైన్డ్ భూములు ఆక్రమిస్తే ఆరు నెలలు జైలు శిక్ష పడే అవకాశం ఉందని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టిఐ యాక్ట్ ద్వారా మన భూములను వేరొకరు మార్పులు చేసుకున్న వ్యక్తులకు ఆర్టిఏ ఆక్ట్ ద్వారా బుద్ది చెప్పవచ్చన్నారు. కానీ కొంతమంది తహశీల్దార్లు కొంతమంది వ్యక్తుల కు భయపడి లేదా లంచాలు తీసుకొని ఫైళ్లను తారుమారు చేస్తుంటారని అటువంటి వారికి భయం ఉండాలంటే ఆర్టిఏ ఆక్ట్ ద్వారా భూ యజమానులు ముందుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. అసైన్ కమిటీలోనైనా ఎస్సీ ఎస్టీ నిరుపేదలకు భూములు ఇస్తారేమో ఆశతో ఉన్నామని సాక్షాత్తు పులివెందుల నియోజకవర్గంలోని ఒక మండలంలో అధికారపార్టీ ప్రజా ప్రతినిధులు, ఆర్డీవో చెప్పినప్పటికీ ప్రభుత్వ పాలకులు వారి మాటను పాటించకపోవడం దారణమన్నారు. కావున అసైన్డ్ భూముల జోలికి వస్తే పిఓటి చట్టం ప్రకారం శిక్ష ఉంటుందని తెలియజేశారు.

బి.మఠానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: కాలజ్ఞానకర్త శ్రీమద్విరాట్ పోతు లూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆల యం నందు భక్తులు కార్తీకమాసాలలో ఆఖరి సోమవారం కావడంతో భక్తులు పోటెత్తారు. ఉదయం తెల్లవారుజాము నుంచే స్వామి ఆలయం నందు ప్రత్యేక దీపాలు ప్రత్యేక కార్యక్రమాలలో భక్తులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. భక్తులకు ప్రత్యేకంగా ఉభయదాతలు అల్పహారాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలను ఏర్పాట్లు చేశారు. రాత్రికి ప్రత్యేక దీపా రాధనోత్సవం కార్యక్రమాలతో పాటు భజన కార్యక్రమాలను ఏర్పాట్లు చేశారు. జగన్మాత ఈశ్వరిదేవి ఆలయంలో కూడ ప్రత్యేకపూజలు అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, వివిధ కార్యక్రమాలను ఏర్పాట్లు చేయడంతో భక్తులకు అల్పహారాన్ని ఆర్య వైశ్యాసుల సంఘం ఆధ్వర్యంలో కొంతమంది ఉభయదాతలు భక్తులకు అందచేశారు. భక్తులకు వాహనాలకు పార్కింగ్ లేకపోవడంతో ద్విచక్ర వాహణాలు రోడ్డు కు అడ్డంగా ఆపడంతో కొంత ఇబ్బందిని ఎదుర్కొన్నారు. ఆర్టీసి బస్సులు, ప్రైవేటు వాహనాలకు అంతరాయం కలగింది.

సొంత నిధులతో వీధిలైట్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కార్పొరేటర్‌గా మమ్మల్ని ఎనుకున్నందుకు ప్రజల అవసరాలు తీర్చేందుకు ముందుం టున్నానని 34వ డివిజన్ ఇంచార్జ్ అలీ అక్బర్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నా వద్దకు వచ్చి అడిగారన్నారు. గత ఆరు నెలల నుండి కార్పొరేషన్ అధికారులకు చెప్పినప్పటికీ వారి వద్ద నుండి ఎటువంటి స్పందన లేదన్నారు తక్షణమే గతంలో 60 లైట్లు ప్రస్తుతం 10 లైట్లు డివిజన్లో ఏర్పాటు చేశానన్నారు. దాదాపు రూ.1.50లక్షల వరకు ఖర్చు అయ్యిందన్నారు.

హైవే నిర్మాణంలో భూములు కోల్పోయేవారిని ఆదుకోండి: టీడీపీ

విశాలాంధ్ర-పులివెందుల: బెంగళూరు ,విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులను ఆదుకోవాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు పరిహారం ఇచ్చే విషయంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూములకు పెద్ద మనసు చేసుకుని రూ.10లక్షల వరకు వరకు ఇప్పిస్తామని యంత్రాంగం చెబుతోందన్నారు. కానీ ఇది సరైన పద్ధతికాదన్నారు. కొందరు రైతులు వారికి ఉన్న పూర్తి భూమిని కోల్పోతున్నారని ,వారి భవిష్యత్ జీవనం ఏ విధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. ఇంకా పెద్ద మనసున్న అధికారులు ,రోడ్డు వస్తే మీకు మేలు కదా ,మీ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది కదా అంటూనే ,నష్ట పరిహారం విషయంలో మీరు గట్టిగా ఉండకూడదు అని చెబుతున్నారని తెలిపారు. ఇదెంత వరకు న్యాయమో వారే ఆలోచించాలని, చట్టాలను పక్కనపెట్టి రైతులని ఆదుకోవడంలో మానవత్వంతో. వ్యవహరించాలన్నారు. వేముల మండలం.వేల్పుల గ్రామం వద్ద ఎకరా కోటిన్నర రూపాయలు ఉంటే సమీప ప్రాంతంలోని బెస్తవారిపల్లి రైతులకు కేవలం రూ.10లక్షలు ఇస్తామనడం సరికాదన్నారు. అలాగే రోడ్డు పోయే అన్ని గ్రామాల రైతులకు న్యాయం చేయాలని, రైతులు కూడా అధికారుల బెదిరింపులకు భయపడకుండా గట్టిగా నిలబడాలని తాను కోరుతున్నట్లు రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు. అవసరమైతే న్యాయ పోరాటం చేసే దానికి కూడా సిద్ధపడాలన్నారు. అలాగే యంత్రాం గం ద్వంద నీతి విడనాడాలన్నారు. ఇక్కడ చట్టం గురించి చెబుతున్న అధికారులు పులివెందులలో గుట్టమీద సేకరించిన వంద ఎకరాల భూమికి నష్టపరిహారం విషయంలో చట్ట ప్రకారం ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు.

అక్కడ ఎకరా ప్రభుత్వ ధర రూ.60లక్షలు వుందని, ఆ లెక్క ప్రకారం వారికి ఎకరాకు కోటిన్నర ఇవ్వాలి .కానీ ఇక్కడ ఎకరాకు పదిహేను ,ఇరవై లక్షలు ఇస్తామని ఎందుకంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. చట్టం అందరికీ ఒక్కటే కదా వీరు నోరు లేని పేదలని మోసం చేస్తున్నారని విమర్శించారు. హైవే భూ నిర్వాసితుల పరిహారం విషయంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని, అందుకు రైతులకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని స్పష్టంచేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. చక్రాయపేట మండలం రెడ్డివారి పల్లి దళితవాడ, మహబూబ్‌నగర్, కుప్పగట్టు పల్లి గ్రామాలల్లో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. వైసీపీ పథకాలు గడప గడపకు చేరాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయమన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. గ్రామ వాలంటరీ, సచివాలయ వ్యవస్థ ద్వారా ఆశించిన ఫలితాలు దక్కాయన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చ డంతో ప్రజలు కూడా సంతోషంగా ఉఉన్నారన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అవినాష్‌రెడ్డి ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలకు హామీనిచ్చారు.

వక్ఫ్‌బోర్డ్ భూమిని అక్రమణదారుల నుండి కాపాడాలి: ఇన్సాఫ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మోడంపల్లె గ్రామ పొలం లోని సర్వే నెంబరు 278/1 భూమిలో అక్రమణదారుల నుండి కాపాడాలని ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ స్పందనలో తహసీల్దార్‌కు ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీల అభివృద్ధి కోసం పూర్వం నవాబుదు, రాజులు, ధనవంతులు, ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం వారికి ఉన్న సంపతలో కొంత దానం రూపంలో ఇవ్వడం జరిగిందని, దీనిపై వచ్చే ఆదాయం ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి కేటాయించాలని ప్రభుత్వం వక్ఫ్‌బోర్డ్‌ను నియమించడం జరిగిం దని మరియు వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించడానికి 12శాఖల ఉన్నత అధికారులను కమిటీగా కేటాయించడం జరిగిందని, అయినా వక్ఫ్‌బోర్డ్ ఆస్తులు అక్రమణలకు గురి అవుతూనే ఉన్నా యన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు స్పందించి వక్ఫ్‌బోర్డ్ భూమిని ఆక్రమించిన భూమిని స్వాధీనం చేసుకొని వక్ఫ్‌బోర్డ్‌కు అప్పగించి, అక్రమణదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని, వక్ఫ్‌బోర్డ్ భూమి అక్రమణలకు గురి కావడానికి సహకరించిన అధకారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ కార్యవర్గ సభ్యులు బాబాఫక్రుద్దీన్, షబ్బీర్, నాగరాజు, ప్రతాప్ పాల్గొన్నారు.

సభ్య సమాజం తలదించుకునేలా చంద్రబాబు వ్యాఖ్యలు: వైసీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సభ్య సమాజం తలదించుకునేలా ప్రతిపక్ష నేత చంద్రబాబు దూషణలకు దిగడం దారుణమని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. కడపలోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గో బ్యాక్ అంటూ విద్యార్థులు న్యాయవాదులు, ప్లకార్డులు ప్రదర్శిస్తే చంద్రబాబు సహనం కోల్పోయి బజారు రౌడీల మాట్లాడడం సరికాదని అన్నారు. రాజకీయాల్లో 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే పెద్దమనిషి మాట్లాడిన మాటలు చూసి జనం విస్తుపోతున్నారన్నారు. చంద్రబా బు వ్యాఖ్యలు రాయలసీమ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి తన రాజకీయ పబ్బం గడుపుకునే పద్ధతికి ఇకనైనా స్వస్తి పలకాలని హితవు పలికారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలోనే బీసీలకు న్యాయం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : భారతదేశంలోనే ఏ ముఖ్యమంత్రులు చేయని విధంగా మన రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసిన ఘనత మన నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సోమవారం ఆయన విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ఆయన పాదయాత్రలో చెప్పిన నవరత్నాలు తూచ తప్పకుండా పాటించి అన్ని సంక్షేమ పథకాలు అవలంబించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. చేనేత నేస్తం చేనేత కార్మికులందరికీ సంవత్సరానికి రూ.24వేలు ఇచ్చి చేనేతలను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుం దన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో వికేంద్రీకరణ అన్ని ప్రాంతాలు అభివృద్ధి జరుగుతాయన్నారు. ఇప్పటికే వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్రలో పరిపాలన విభాగం వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో హైకోర్టు, కోస్తాలో శాసనసభ పరిపాలన విభాగం చేసిన ఘనత ముఖ్య మంత్రిదేనన్నారు. అమ్మఒడిపేరుతో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో తల్లులకు రూ.15వేలు వేసి వాళ్ల ఆర్థిక భరోసాకు చదువుకు భరోసా కల్పించిన వ్యక్తి జగన్అన్నారు. రాబోయే ఎన్నికల్లో తప్పక ప్రజలు వైసీపీకే ఓటు వేసి గెలిపించి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చూడాలని అప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.

గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

విశాలాంధ్ర-సిద్దవటం : గర్భిణీ స్త్రీలు అంగన్వా డీల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని రాష్ట్ర ఉమెన్స్ కమి షన్ సభ్యురాలు గజ్జెల లక్ష్మీ సూచించారు. మండలకేంద్రమైన సిద్దవటం ఎగువపేటలోని ఒకటవ సెంటర్, ఎస్. రాజంపేట గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సోమవారం రాష్ట్ర ఉమెన్స్ కమిషన్ సభ్యురాలు గజ్జెల లక్ష్మీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలకు బాల్య వివాహాలు చేసుకుంటే జరిగే నష్టాల గురించి అవగాహన కల్పిం చారు. బాల్య వివాహాలు చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. బహిష్టు సమయంలో కిశోర బాలికలు, మహిళలు పాటించాల్సిన పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని రిజిస్టర్లు, పౌష్టికారం స్టాకు, పాలు, గుడ్లు, వైఎస్ఆర్ కిట్టు నాణ్యతను, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుం టున్న విద్యార్థుల చేత బోర్డుపై వున్న పదాలను, అక్షరాలు పలికించి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసీడియస్ సీడిపిఓ శ్రీదేవి, సూపర్వైజర్ జెహరాబీ, పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

గంజాయి స్వాధీనం

ఇద్దరు అరెస్ట్: ఏఎస్పీ ప్రేరణ్‌కుమార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైదర్‌ఖాన్ వీధికి చెందిన షేక్ ఇస్మాయిల్, అమినిగారి గురుబాబులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3.01కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ ప్రేరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ ప్రేరణ్‌కుమార్ మాట్లాడుతూ అందిన సమాచారం మేరకు సోమవారం ఉదయం 7:45నిమిషాలకు వన్‌టౌన్ పరిధిలోని హైదర్‌ఖాన్ వీధిలోని షేక్ ఇస్మాయిల్ ఇంటికి ఎస్ఐ రాజారెడ్డి, ఎస్ఈబీ ఎస్ఐ మోహన్‌రెడ్డి సిబ్బంది కలిసి సోదా చేయగా షేక్ ఇస్మాయిల్ అమినిగారి గురుబాబు గంజాయి కలిగి ఉండటంతో అరెస్ట్ చేశామని తెలిపారు. వారి వద్ద నుండి 3.01కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సీఐ రాజారెడ్డి, ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ కోసం పాదయాత్ర

విశాలాంధ్ర-ఖాజీపేట : జిల్లాకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఉక్కు పరిశ్రమ కోసం డిసెంబర్ 9 నుంచి ఐదు రోజులపాటు సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. ఆదివారం మైదుకూరులో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో చంద్ర పాల్గొన్నారు. జిల్లాలోని కన్యతీర్థం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించే పాదయాత్రలో సీపీఐ నాయకులు కె. రామకృష్ణ. జి.ఈశ్వరయ్య, జి.ఓబులేసు పాల్గొంటారని ఈ సందర్భంగా చంద్ర తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రాజుపాళెం : గ్రామంలో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలుంటాయని ప్రొద్దుటూరు రూరల్ సీఐ మధుసూదన్ గౌడ్ అన్నారు. ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు మండలంలోని చిన్నశెట్టిపల్లె గ్రామంలో శనివారం తెల్లవారు జామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వ హించారు. గ్రామంలోని అనుమానిత ప్రాంతాల్లో, కల్లాల్లో, గడ్డి వాముల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-బి.కోడూరు : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. త్రిదండి చిన్న జీయరాస్వామి మంగళాశాసనములతో మహిళా ఆరోగ్య వికాస్ విజయవాడ బృందం మహిళలకు అవగాహన కల్పించారు. శిబిరంలో మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందచేశారు. వికాస తరంగిణి సమన్వయ కర్త మాధవి రవీంద్ర మాట్లాడుతూ ఇంతవరకు వివిధ ప్రాంతాలలో 1262 శిబిరాలు నిర్వహించి మహిళలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించామన్నారు. శిబిరంలో స్వాతి, వికాస తరంగిణి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ స్థల సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-సింహాద్రిపురం : కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డిల చొరవతో సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు గ్రామంలోని అంకాలమ్మ ఆలయ స్థల సమస్య పరిష్కారమైంది. అంకాలమ్మ ఆలయానికి సంబంధించిన 1.84 ఎకరాల స్థలం అక్రమ కట్టడాలతో ఆక్రమణకు గురైంది. ఈ విషయాన్ని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లడంతో వారు చొరవ తీసుకుని ఆదివారం గ్రామంలోని అంకాలమ్మ ఆలయం వద్ద ఎస్ఐ సునీల్ కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో అక్రమ కట్టడాలను తొలగించారు. అలాగే ఆలయ స్థలంలో ఉన్న స్మశానాన్ని దిద్దేకుంట రోడ్డులోకి మార్చారు. దీంతో గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థలంలో అక్రమ కట్టడాలను తొలగించారు.

ఘనంగా దస్తగిరిస్వామి జెండా పండుగ

విశాలాంధ్ర-ముద్దనూరు : ముద్దనూరులోని దస్తగిరి స్వామి జెండాపండుగను భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జమ్మలమడుగు ఆస్తాన ఏ గౌసియా పీఠాధిపతి సయ్యదా గౌస్పీరా ఖాద్రీ సోదరుడు సయ్యద్ నిజాముద్దీన్ జెలియా ఖాద్రీ ఇంటి నుంచి దస్తగిరిస్వామి జెండాను పూరవీధుల గుండా ఊరేగింపు నిర్వ హించి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి దస్తగిరిస్వామి యొక్క జీవితచరిత్రను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

వేంపల్లెలో కార్తీక వనభోజనం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని గౌరీదేవి ఆలయం సమీపంలో సోమవారం కార్తీక వనభోజనం ఏర్పాటు చేశారు. కార్తీక సోమవారం పురస్కరించుకుని బలిజ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు కొత్తూరు రెడ్డెయ్య, కటిక చంద్ర, వార్డు మెంబరు అంజి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రస్వామి కల్యాణం

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని కొండూరు గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వయంగా ప్రతిష్ఠించిన శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో సోమవారం వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవార్ల పంచమ కల్యాణ మహోత్సవం కమనీయంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని కీ.శే.కొత్తమద్ది సుబ్బయ్య, ఆయన సతీమణి కీ.శే. లక్ష్మీదేవి కుమారులు వీరకుమార్, నాగరాజు, శివరామప్రసాద్, కృష్ణమూర్తి, సత్యనారాయణ, పవన్‌కుమార్ మరియు కడప కొత్తమద్ది కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కడప నగర మేయర్ కొత్తమద్ది సురేష్‌బాబు కుటుంబీకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం కొత్తమద్దివారి పవన్‌కుమార్ కుటుంబీకుల ఆధ్వర్యంలో 500 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు కండక్టర్ కొమారి గంగిరెడ్డి, ఆర్అండ్‌బి డాక్టర్ మల్లికార్జున, పుల్లయ్య యాదవ్, ఎద్దుల ప్రద్యుమ్నరెడ్డి, కొండూరు వైస్ ప్రెసిడెంట్ బోవిళ్ల రామకృష్ణారెడ్డి , వాటర్‌ప్లాంటు వీరారెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్ ప్రభుత్వాన్ని దీవించండి: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాష అన్నారు. నగరంలోని 13 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఎం. రామ లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో అరవింద నగర్ సచివాలయం-1 పరిధిలోని బాబుజి రోడ్డు, నేతాజీ రోడ్డు, రామాలయం రోడ్డు పలు ప్రాంతాల్లో పర్యటించి 63వ రోజు న "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర 13 వ డివిజన్ కార్పొరేటర్ ఎం. రామలక్ష్మణ్ రెడ్డి, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వనభోజనంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మేయర్ : కడప నగరంలోని రామచంద్రపురంలో ఏర్పాటుచేసిన కార్తీకమాసా వనభోజన మహోత్సవంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, మేయర్ సురేష్ బాబులు పాల్గొన్నారు. సోమవారం వైఎస్ఆర్సిపి బిసి విభాగ అధ్యక్షుడు బంగారు నాగయ్య స్పెషల్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఈ కార్తీకమాసంలో వనభోజనం చేయడం సంతోష్ దగ్గర విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి మాసిమ బాబు, వైసిపి నాయకులు డాక్టర్ సోహెల్ అహ్మద్, నారపరెడ్డి సుబ్బారెడ్డి, సమరనాథరెడ్డి, కాల్ టెక్స్ హఫీజుల్ల, అలీ అక్బర్, గౌస్‌బాషా (చాక్లెట్), బుద్దాయి పల్లె కృష్ణారెడ్డి, బసవరాజు, ఈటె రామచంద్రయ్య గోపాలకృష్ణ, ఆర్ వి రమణ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే పి.రవీంద్ర నాథరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పాయసంపల్లె గ్రామంలో రూ.2 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరో గ్యకేంద్ర భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అందులో భాగం గానే పాఠశాలలు, ఆసుపత్రులలో నాడు నేడు కార్య క్రమం ద్వారా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, ప్రతి ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, సిబ్బంది కొరత లేకుండా చూస్తోందన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేయడంతో పాటు ప్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువ చ్చినట్లు ఆయన తెలిపారు. పాయసంపల్లె గ్రామస్తులే కాకుండా చుట్టు పక్కల గ్రామస్తులు పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు "మానవాసుర" సినిమా విడుదల

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో మంగళవారం సాయంత్రం 5గంటలకు శ్రీనివాసా థియేటరులో మానవాసుర ఉచిత సినిమా విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో సినిమా బృందాన్ని స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రూరల్ సిఐ బాల మద్దిలేటి, ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ హాజీవల్లి, పట్టణ ఎస్ఐ చిరంజీవిలు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉచిత ప్రదర్శనతో ప్రజలకు వినోదం అందివ్వడం అభినందనీయమన్నారు. సమాజాని కి మంచి సందేశం ఇచ్చే సినిమాలు నిర్మించి, యువత లో సామాజిక దృక్పథం అవలంబించే సందేశాత్మక చిత్రాలు తీసి పేరు ప్రఖ్యాతలతో మరెన్నో మంచి సినిమాలు తీయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సినిమా హీరో యర్రగుడి మహేష్, హీరోయిన్ ఆశా జ్యోతి, డైరెక్టర్ షఫీ ఉల్లా, నిర్మాత జాస్మిన్, నటీ నటులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు నరసింహ, రాజా తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువలా అన్నలింగార్చన

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరిం చుకొని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారు జాము నుండి శైవాల యాల్లో ఆదిదంపతులకు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్థానిక కడప రోడ్డులోని మహేశ్వరనగర్‌లో వెలసిన శ్రీఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అన్నలింగార్చన, సహస్ర బిల్వ దళార్చన, ద్వాదశ జ్యోతిర్లింగపూజ, నక్షత్రహారతి కార్యక్రమాలు ఆలయ అర్చకులు అయ్యలూరు కిరణ్‌కుమార్‌శర్మ సారధ్యంలో ఘనంగా జరిగాయి. విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఆలయ ధర్మకర్త,వార్డు కౌన్సిలర్ తుంగా వెంకటరామిరెడ్డి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పంచామృతం, తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తునదీపాలు వెలిగించారు.

అంజన్న సన్నిధిలో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలో వెలసిన వీరాంజనేయస్వామి ఆలయంలో సోమవారం వైసీపీ నాయకులు మూలి బలరామిరెడ్డి, హేలు గంధార్‌రెడ్డి, పారిశ్రామికవేత్త మాడెం పుష్పనాథ్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకుని వారు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ముకుంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ వంక బ్రిడ్జిని త్వరగా నిర్మించాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్పందన కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నజీర్ అహ్మద్ మాట్లాడుతూ కడప నగరంలోని బుగ్గ వంకపై షామిరియా మసీదు లా కాలేజీ రోడ్డు వద్ద బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరారు. ఈ విషయంపై పలుదపాలుగా కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. త్వరలో బ్రిడ్జి నిర్మాణం పనులు చేపడతామని చెప్పియున్నారు. ఈ విషయంపై అప్పుడు మున్సిపల్ కమిషనర్ వారు రెండు బ్రిడ్జిలకు సంబంధించి 12 కోట్లు రూపాయలకు ఎస్టిమేషన్ వేసి పంపించడం జరిగింది. ఇప్పటికి దాదాపు 70 రోజులు కావస్తున్న ఎక్కడ పెండింగ్ ఉన్నదో తెలియడం లేదు. షా మిరియా మసీదు దారి మూసివేసి ఒక సంవత్సరం అవుతున్నది ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈమధ్య జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మేయర్ సురేష్ బాబు ముక్తకంఠంతో తెలుపుతూ నగరంలోని పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన చేస్తామని ప్రకటించడం జరిగింది అన్నారు. రోజులు గడుస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు ఇంతవరకు ప్రారంభించలేదు. త్వరగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల యొక్క సమస్యను పరిష్కరించవలసిందిగా కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్, మాజీ పిసిసి జాయింట్ సెక్రెటరీ కర్నాటి చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరిపుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక పెద్ద చెప్పలికి వెళ్లే రహదారిలో గల అక్కదేవ తల కాలనీలో సమీపంలో వేప చెట్టుకు లుంగీతో ఉరివేసుకొని వ్యక్తి మార్పురి బాబు(51) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. అదే కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు. మృతికి గల కారణాలు ఆరాతీశారు. మృతునికి ముగ్గురు కుమారులు భార్య కలదు. మృతునికి చర్మవ్యాధి ఉండడం తో ఇక బాగు కాదనే భయంతో మనస్థాపానికి గురై చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు తెల్పిన కుమారుడు వినోద్ కుమార్. పోలీసులకు ఫిర్యాదు అందించారన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ముస్లిం మైనారిటీలపై అఘాయిత్యాలు మానుకోవాలి

విశాలాంధ్ర - కమలాపురం : ముస్లిం మైనారిటీలపై వరుస అఘాయిత్యాలు మానుకోవాలి జిల్లాటీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఖాదరబాషా మాట్లాడుతూ రావాలి కావాలి జగన్ అని, మీరు ఉన్నారు మీరు విన్నారు అని ఏరికోరి తెచ్చుకున్న ప్రభుత్వంలో ఇటువంటి కనీవినీ అఘాయిత్యాలు, అరాచకాలు ముస్లిం మైనారిటీలపై జరుగుతుంటే మీరు చోద్యంచూస్తూ ఉండడం, వైసీపీ ముస్లిం మైనారిటీ ప్రజాప్రతినిధులు కనీసం స్పందించటం లేదన్నారు. మొన్న నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబ సమేతంగా ఆత్మ హత్య చేసుకోగా, నిన్న కర్నూల్ జిల్లా అత్యాచారయత్నం చేసి హత్యకుగురైన హాజిర హంతకుల జాడ ఇప్పటివరకు లేదన్నారు. ఇదిఇలాఉంటే కదిరి పట్టణానికి చెందిన ఇమామ్ బి నివాసాన్ని కూల్చివేయడం, చూస్తుంటే ఇందుకేనా మిమ్మల్ని ప్రజలు ఏరికోరి ఎన్నుకొని మీకు అధికారం ఇచ్చింది అని తీవ్రముగా ఖాదర్ భాషా విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఈ విషయాలన్నిటిని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన బుద్ధి ప్రభుత్వానికి తెలుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా టిడిపి కార్యదర్శి సుధాకర్ అంకిరెడ్డి మండల అధ్యక్షులు రాఘవరెడ్డి వార్డు సభ్యుడు ధర్మారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించి ఆర్టీపీపీ కార్మికుల

ఉద్యమానికి పలు సంఘాల మద్దతు- శిబిరం ఏర్పాటుకు అనుమతించని పోలీసులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) కాంట్రాక్టు కార్మికులు, భూ నిర్వాసితులు సోమవారం 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ ప్రధాన ద్వారం వద్ద రోడ్డుపైనే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ శిబిరం ఏర్పాటుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో కార్మికులు రోడ్డుపైనే బైఠాయించడం గమనార్హం. నెల్లూరు జిల్లాలోని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కార్మికులకు వర్తింపచేసిన 163 జీవోను తమకు కూడా వర్తింపచేయాలని ఇక్కడి కార్మికులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. జెన్‌కో యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తమపట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం అన్యాయమని కార్మికులు వాపోతున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తాము నిరసనకార్యక్రమాల ను కొనసాగిస్తున్నామని అందులో భాగంగానే శిబిరాన్ని ఏర్పాటు చేసుకోవాలని భావిస్తే పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం ఏమిటని వారుప్రశ్నిస్తున్నారు. కాగా కార్మికుల ఉద్యమా నికి ఏఐటీయూసీ నాయకులు పొన్నా శివయ్య, చాంద్‌బాష, సీఐటీయూ నాయకులు కొండారెడ్డి, టీఎన్‌టీయుసీ వీరారెడ్డి, సీపీఐ సుబ్బారెడ్డి, సున్నపురాళ్లపల్లె సర్పంచ్ మణినాథరెడ్డితో పాటు పద్మనాభరెడ్డి, నారపురెడ్డి, సూర్యుడు, సంజీవరెడ్డి, తారకరామారెడ్డి, సుబ్బరామయ్య తదితరులు తమ సంఘీభావం ప్రకటించారు. అలాగే తెదేపా మండల శాఖఅధ్యక్షులు మాలెపాడే మోహన్‌రెడ్డి కూడా కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఇందుకోసం తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జమ్మలమడుగు రూరల్ : వైయస్సార్ కడప జిల్లా జమ్మల మడుగు మండలంలోని గొరిగేనూరు గ్రామంలో సోమవారం జమ్మలమడుగు శాసన సభ్యులు డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి డ్రైనేజీ మరియు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు.2 కోట్ల 50 లక్షల రూపాయలు డిఎంఎఫ్ ఫండ్ ను కడప ఎంపీ అవినాష్ రెడ్డి సహాయంతో ఈ గోరిగేనూరు గ్రామానికి తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. నారా చంద్రబాబు నాయుడుకు మతి భ్రమించిందని అన్నారు. చంద్రబాబు చివరి ఎన్నికలని ప్రజలకు చెప్పడం హాస్యాస్పదమన్నా రు. 2014 మేని ఫెస్టోను సక్రమంగా అమలు చేయలేదని 2019లో వైసీపీని గెలి పించారన్నారు. రాజకీయాల్లో చంద్రబాబు పనికిరాడని ప్రజలు దూరం పెట్టారని ఆయనకు 2019 ఎన్నికలే చివరి ఎన్నికలన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రారంభం

విశాలాంధ్ర-కాశినాయన : నర్సాపురం గ్రామంలో 104 వాహనం ద్వారా ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ 21/11/2022వ తేది డాక్టర్ ప్రశాంతి,104డాక్టర్ వెంగలరావు ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగింది. నరసాపురం, మిద్దెల, మూలపల్లి, నరసన్న పల్లి గ్రామాలప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. జ్వరం, జలుబు, దగ్గు, వళ్ళు నొప్పులు, ఆస్తమా, టీబీ, తలనొప్పి లాంటి జబ్బులకు వైద్యం అందించడం జరిగింది. 10మందిగర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు చేసి అనీమియా వున్న ఇద్దరికీ ఐరన్, క్యాల్షియమ్ మాత్రలు ఇవ్వడం జరిగింది. గర్భ వతులు, బాలింత లకు పోషకాలు కల్గిన ఆకు కూరలు,ఖనిజలవణాలు, మాంస కృత్తులు, విటమిన్స్ కల్గిన పాలు, గ్రుడ్లు,తమ రోజు తినే ఆహారం లో ఉండాలని డాక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో 62మందికి వైద్యం అందించడం జరిగింది. షుగర్, బీపి వున్న వారికి పరీక్ష లు చేసి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, ఆశా నోడల్ అధికారి శారద, మండల ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, సుబ్బరాయుడు, ఆరోగ్య పర్యవేక్షకురా లు నాగమణి, వైద్య సిబ్బంది బీబి, హరిత, మిడ్ లవల్ హెల్త్ ప్రొవైడర్ /సి హెచ్ ఓ కరుతమ్మ, సచివాలయం అబ్జర్వర్ చంద్రశేఖర్, కంప్యూటర్ ఆపరేటర్ పద్మ,104వాహనం డ్రైవర్ రవి, ఆశా కార్యకర్తలు మల్లేశ్వరి, రహీమున్నిశ, పెద్ద ఓబులమ్మ, చిన్న ఓబులమ్మ, పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం వనం బావి శివాలయం వద్ద సోమవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహిం చారు. కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకుని ఏర్పా టు చేసిన ఈ పవిత్ర కల్యాణ మహోత్సవానికి భక్తులు విశిష్ఠ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు కనులారా కల్యాణాన్ని వీక్షించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. లింగాల సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

శైవక్షేత్రాలకు దీపకాంతుల శోభ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలకు సోమవారం దీప కాంతుల శోభ సంతరించు కుంది. కార్తీకమాసం చివరి సోమవారం కావడంలో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణ పరిధిలోని మిట్టమల్లేశ్వ రాలయం, కనంపల్లి సమీపంలోనిసిద్ధ లింగేశ్వరాల యం, పంచ లింగాల కోన, గుండాల కోన, కోన గవేశ్వర స్వామి ఆలయం, అలాగే వేముల మండలం నల్లచెరువు పల్లి సమీపంలో మోహన గిరిపై వెలసిన బైరవ క్షేత్రం, లింగాల మండలం పార్నపల్లె సమీపంలో వెలసిన కోనమల్లేశ్వరాలయం, సింహాద్రిపురం మండ లం రావుల కొలను పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ భానుకోట సోమేశ్వంక్షేత్రం, తొండూరు మండలంలో వెలసిన దేవరకోన, కన్యక చెలిమి, వేంపల్లి పంచాయతీ పరిధిలో వెలసిన గవి మల్లేశ్వర ఆలయం, చక్రాయపేట మండలం గండి క్షేత్రం వెలిసిన శివాలయాలు దీప కాంతులతో దేదీప్య మానంగా ప్రకాశించాయి. దీంతో ఈ ఏడాది కార్తీక మాసాలు ముగిసినట్లుగానే భక్తులు భావిస్తున్నారు. ఏడాది పొడవునా ముఖ్యంగా కరోనా వంటి విపత్కర పరిస్థితులు రాకుండా కాపాడాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భక్తులు శివయ్యను వేడుకున్నారు.

రక్షణ ఆధ్వర్యంలో అన్నదానం



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో కీ. శే. జలతోటి కమలమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారూ తెలుపుతూ మా అవ్వ కమలమ్మ గారి జ్ఞాపకార్థం పేదలకు నిరాశ్రయులకు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చడం ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారుణ్య, రత్న, రేవంత్, విజయ్ బాబు, అనూష పాల్గొన్నారు.

గుంతలు పూడ్చినందుకు ధన్యవాదాలు

విశాలాంధ్ర-కొండాపురం: కడప-తాడిపత్రి జాతీయ రహదారి పైన కొండాపురం నుండి సుగుమంచిపల్లె గ్రామాల మధ్యలో రోడ్డు ఎక్కువగా గుంతలు పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో గతంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయ డంతో పాటు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సోమవారం అధికారులు గుంతలు పూడ్చటంతో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, సీపీఐ నాయకులు సుదర్శన్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు వెంకటరమణలు ధన్యవాదాలు తెలిపారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

దొంగ ఆన్‌లైన్ చేసిన తహశీల్దారును అరెస్టు చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని బాలిరెడ్డిపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని దళితవాడ నివాసులకు ఇచ్చిన భూములను దొంగ ఆన్లైన్ చేసి దళితులకు అన్యాయం చేసిన తాహశీల్దారును వెంటనే అరెస్టు చేసి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి నిరుపేద దళితులకు న్యాయం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి.నాగమ్మ అధ్వర్యంలో తాహశీల్దారు కార్యాలయం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ దళితుల భూములకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1155 సర్వే నెంబర్ లో 30 సంవత్సరాలుగా వర్షాధార పంటలు పండిస్తూ అతికష్టం మీద జీవనం సాగిస్తున్నారన్నారు. 1770 నుండి 77 వరకు సబ్ డివిజన్ నెంబర్లు ఉన్నాయన్నారు. బాలిరెడ్డిపల్లి దళితవాడ వద్ద ఉన్న భూములు దళితులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే రెవిన్యూ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు చేపడతామని అధికారులను హెచ్చరించారు. డిహెచ్‌పిఎస్ మోడి శివయ్య, కోడూరు సిపిఐ మండల సహాయ కార్యదర్శి గంగాపూరి సుధాకర్, ఓబులవారిపల్లి సిపిఐ మండల నాయకులు వెంకటరెడ్డి, నరసింహులు, తిరుపాలయ్య, నాగరాజు, రోశమ్మ, నారాయణమ్మ తదితరులు ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రం అందజేసి ధర్నా కార్యక్రమాన్ని విరమించారు.

శివాలయానికి రూ. 60 లక్షలు మంజూరు

విశాలాంధ్ర-పెనగలూరు : మండలంలోని ఈటమాపురం గ్రామ సమీపంలో ఉన్న శివాలయానికి దేవదాయశాఖ రూ.60 లక్షలు నిధులు మంజూరు చేసిందని ఈటమాపురం పెంచల నరసిం హస్వామి ఆలయ ట్రస్టు చైర్మన్ బత్తిన తిరుపాల్ రెడ్డి, బత్తిన గుండాల్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం వేదపండితులతో పూజలు నిర్వహించి పురాతనకాలం నాటి దేవాలయాన్ని జేసీబీతో తొలగించి శుభ్రం చేయించారు. నూతనంగా మంజూరైన నిధులతో కొత్త దేవాలయాన్ని ఇక్కడ ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఈటమాపురం పెంచల నరసింహస్వామి అభివృద్ధి చైర్మన్ శంకర్రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాజు, రిటైర్డ్ సబ్ కలెక్టర్ ఈశ్వరయ్య, గ్రామంలోని పెద్దలు పాల్గొన్నారు.

రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట అగ్రహారం నందు గత వారంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఈశ్వర్ అనే బాలుడు కుటుంబానికి ఆరోజు ఎమ్మెల్యే చెప్పిన మాటకు కట్టుబడి సోమవారం ఏపీఎండిసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెక్కును అందజేసి మీ కుటుంబానికి మేము అండగా ఉంటాం అన్ని విధాల ఆదుకుంటాం, ఆందోళన చెందవద్దని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీఎండిసి సిపిఓ వెంకటరమణ, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, రాజంపేట డిఎస్పి శివభాస్కర్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, సిఐ.ఎస్ విశ్వనాథరెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హేమనవర్మ కోడూరు వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి,ఓబులవారిపల్లి ఎస్ఐ.శ్రీకాంత్ రెడ్డి,ఉప సర్పంచ్ కౌలూరు నారాయణ రెడ్డి,గల్లా శ్రీనివాసులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల కార్యదర్శి నాగమ్మ, కె.నరసింహులు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తమెనూ ప్రకారం పాఠశాలలో జగనన్న గోరుముద్ద

విశాలాంధ్ర-రామాపురం : కొత్త నిబంధన ప్రకారం పాఠశాలలో జగనన్న గోరుముద్ద మెనూ అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు తెలిపారు. సోమవారం మండలంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్త నిబంధనలు అమలు చేస్తూ జగనన్న గోరుముద్దను పాఠశాల విద్యార్థులకు అందించాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు కొత్త మెనూను తప్పక అమలు చేయాల్సి ఉంటుంది అన్నారు.

మిట్స్ విద్యార్థులకు పోస్ట్ ఆఫర్ కనెక్ట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - కురబలకోట : మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నందు పోస్ట్ ఆఫర్ కనెక్ట్ ను నిర్వహించారు.మైండ్ ట్రీ కంపనీ ఇదివరకు బి.టెక్ మరియు ఎంసిఏ చివరి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 234 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పొందారు.వీరికి కళాశాల నందు సోమవారం పోస్ట్ ఆఫర్ కనెక్ట్‌ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రమోద్,మైండ్ ట్రీ అసోసియేట్ డైరెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగంలో చేరే ముందు 3 నెలల ఇంటర్న్‌షిప్‌ను విద్యార్థులకు వారి చదివే సమయంలో మైండ్ ట్రీ నందు పనిచేయాలని విద్యార్థులతో అన్నారు.బి.టెక్ పూర్తి చేసిన తరువాత ఉద్యోగంలో చేరుతారని ఆయన అన్నారు.విద్యార్థులు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్,డేటా సైన్స్,మెషిన్ లెర్నింగ్ మొదలైన నూతన టెక్నాలజీలపై పట్టు సారించాలని అన్నారు.మైండ్ ట్రీ ఉద్యోగం పొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్‌తోపాటు విభాగాధిపతులు అధ్యాపకులు మరియు ట్రెనింగ్ ప్లేస్‌మెంట్ టీం పాల్గొన్నారు.

అప్ప అకాడమీలో ఇంతియాజ్ అహ్మద్‌కు సన్మానం

విశాలాంధ్ర - గుర్రంకొండ : హైదరాబాద్‌లోని అప్ప అకాడమీలో రాష్ట్ర ప్రభుత్వం మాజీ రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్‌ను తెలంగాణ డీజీపీ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.1998 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీలో అప్పట్లో పోలీసు అధికారులు డీఎస్పీ,సీఐ,ఎస్.ఐ తదిరులకు లీగల్ ఒపీనియన్స్,సలహాలు,సూచనలు,అదేవిధంగా 6 సంవత్సరాలుపాటు చట్టాలపై అవగాహన కల్పించారు.అప్పట్లో ఇతని వద్ద శిక్షణ పొందిన వారు ప్రస్తుతం ఉన్నత అధికార హోదాల్లో ఉండడం విశేషం.వీరి ఆధ్వర్యంలో 6సంవత్సరాలు శిక్షణ పొందిన అధికారులు దుశ్శాలువ,పూలమాలతో సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఇలాంటి విలువల గల జడ్జిల వద్ద శిక్షణ పొందడం తమ అదృష్టమని కొనియాడారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర-నందలూరు :: నాలుగవ కార్తిక సోమవారాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. మండలంలోని నాగిరెడ్డి పల్లె, నారాయణరాజుపేట దారిలో వున్న శివాలయం వద్ద దాదాపు వెయ్యి మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొన్నారు. ఈ సంధర్భంగా నాగిరెడ్డిపల్లెకు చెందిన కీర్తిశేషులు పల్లె మైరాం రెడ్డి జ్ఞాపకార్థం వారి ముని మనవడు పల్లె తన్వేష్ రచణ్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లె గ్రీష్మంత్ రెడ్డి, పుత్తా శంకర్, ముమ్మడిశెట్టి సుధాకర్, ఎలక్ట్రికల్ కిరణ్, ఫరీద్, వంశీ, సురేష్, కనకయ్య, శివకోటి, బొమ్మి సాయి కృష్ణ, పూజారి సర్వేశ్వరాచారి, భక్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి:కలెక్టర్

- ఈనెల 25వ తేదీన మదనపల్లెలో ముఖ్యమంత్రి పర్యటన

విశాలాంధ్ర - మదనపల్లె : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మదనపల్లె పర్యటన ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ పి.ఎస్.గిరీష సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ గిరీష మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషాతో కలిసి బీటీ కళాశాల నందు హెలిపాడ్ నిర్మాణ పనులు,టిప్పు సుల్తాన్ గ్రౌండ్ నందు బహిరంగ సభ ఏర్పాట్ల పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న విద్యాదీవెన నాలుగో విడత నిధులు విడుదల కార్యక్రమానికి మదనపల్లెకు విచ్చేస్తున్నారని,సీఎం పర్యటన కార్యక్రమంలో ఎటువంటి పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.సీఎం పర్యటన సందర్భంగా అధికారులకు కేటాయించిన విధులు ప్రత్యేక శ్రద్ధతో జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.ఈనెల 24వ తేదీ ఉదయానికల్లా అన్ని పనులు పూర్తి కావాలన్నారు.బీటీ కాలేజ్ గ్రౌండ్ నందు హెలిపాడ్ నిర్మాణ పనులు జాగ్రత్తగా చేపట్టాలని ఆర్‌అండ్‌బి ఈఈకి సూచించారు.ప్రజలు ఎటువంటి తోపులాటకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో ముఖ్యమంత్రికి అర్జీలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అవసరం మేరకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. తొలిసారిగా జిల్లాకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మనుజారెడ్డి, ఆర్డీవో మురళి,మున్సిపల్ కమిషనర్ ప్రమీల,ఆర్ అండ్ బి ఈఈ అరవింద దేవి,డిపిఓ నాగరాజ,తహసిల్దార్ శ్రీనివాసులు, మునిసిఫల్ వైస్‌ఛైర్మన్ నూర్ అజాం,మునిసిఫల్ రెండవ వైస్‌ఛైర్మన్ జింకా వెంకటా చలపతి,మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,కౌన్సిలర్లు బి.ఎ.ఖాజా,ఈశ్వర్ నాయక్, సలీం ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు శ్రద్ధ చూపాలి: డిఆర్‌ఓ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల నుంచి వివిధ సమస్యలపై వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను డిఆర్ ఓ సత్యనారాయణ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని స్పందన హాల్లో స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ ఓ సత్యనారాయణ జిల్లా నలుమూలల ప్రజల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో డిఆర్ ఓ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీల తిరస్కారం జీరో కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా స్పందనపై సమీక్షలు నిర్వహిస్తున్నారని, అధికారులు అందరూ కూడా బాధ్యతతో సీరియస్‌గా తీసుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులు వివరాలిలా వున్నాయి. పుల్లంపేట మండలం, టీ.కమ్మపల్లికి చెందిన రంగమ్మ తనకు 1999లో ఇంటి పట్టా ఇచ్చారని, కానీ స్థలం చూపించలేదని వినతి పత్రం అందజేశారు. సంబేపల్లి మండలం, దేవపట్ల గ్రామం, రెడ్డివారిపల్లెకు చెందిన జె. కృష్ణమూర్తి సర్వేనెంబర్ 1031/1లో 3.98 సెంట్ల భూమిని గత 50 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్నాను. వీఆర్ ఓ ఆన్లైన్ చేయలేదని అర్జీ ఇచ్చారు. కోడూరు మండలానికి చెందిన ఎలిశెట్టి.కళ్యాణ్ తమ గ్రామంలో 758/1, 758/2 సర్వే నెంబరులో తాను అనుభవంలో ఉన్నానని, కొంతమంది దౌర్జన్యంగా వచ్చి భూమిని సాగు చేయడానికి ప్రయత్నిస్తున్నారని, న్యాయం చేయాలని వినతి పత్రం ద్వారా కోరారు. వీరబల్లి మండలం, మట్లి వడ్డెపల్లికి చెందిన డి.లక్ష్మీదేవి పట్టాదారు పాస్ పుస్తకములు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. కలకడ మండలం, కోనకు చెందిన రహంతుల్లా వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞాపన పత్రం ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై బాధితులు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ప్రజలు ఇచ్చిన పత్రాలను జత చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఏపిఎండిసి కార్మికులందరికీ డిసిగ్నేషన్లు అమలు చేయాలి:ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మంగంపేట ఏపిఎండిసి లో పనిచేయుచున్న కార్మికులందరికీ డిసిగ్నేషన్లు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సోమవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులుకు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు టి. రాధాకృష్ణ, ఏపిఎంసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రదాన కార్యదర్శి పోకూరు మురళి, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఎం. గంగాధర్ తదితరులు వినతిపత్రం సమర్పించారు. 1 ఫిబ్రవరి 2022 న మైనింగ్ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులతో సమక్షంలో ఏపిఎండిసి మేనేజ్మెంట్ వారు కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమాన పనికి సమాన వేతనం ఇవ్వడానికి అంగీకరించారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కార్మికుల పనిని బట్టి డిసిగ్నేషన్ ఇవ్వకుండా ఎంటిఏ-1, ఎంటిఏ-2 అని కార్పోరేషన్ లో లేనిపోని డిసిగ్నేషన్ అమలు చేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలన్నింటిపై చర్చించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ఏపిఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దినేష్, హరి, మణికంఠ, కృష్ణ చైతన్య, నాగార్జున, అనిల్ బాస్, నారదాసు, వెంకటేష్, సురేష్ బాబు, మనోజ్ కుమార్,చంగల్ రాయుడు, హరికృష్ణ, గోవర్దన్ రెడ్డి తదితరులు కలసి ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి:సిపిఐ

విశాలాంధ్ర-గాలివీడు : మండలంలోని గోరాన్ చెరువు-గాలివీడు సరిహద్దు గ్రామాల్లో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం గోరాన్ చెరువు గ్రామం సర్వే నంబర్ 900-బి1 లోని 85 సెంట్ల ప్రభుత్వ స్థలంలో తాసీల్దార్ హెచ్చరిక బోర్డు తొలగించిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు.అనంతరం సర్వే నంబర్ 890,900-బి8,900-బి9 లలో కూడా ఆక్రమణదారుల బరితెగించి మూర 3 లక్షల నుండి 5 లక్షల ధరను నిర్ణయించి కోట్లు కొల్లగొడుతూ ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి,గిరి, ప్రసాద్,హరి,ఓబులేసు,ఖాదర్ పాల్గొన్నారు.

వరకట్న వేధింపులపై కేసు నమోదు

విశాలాంధ్ర - నిమ్మనపల్లె : అదనపు వరకట్నం వేధింపులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఫాతిమా తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం ఎస్.ఐ.మాట్లాడుతూ మండల పరిధిలోని ముష్టూరు పంచాయతీ దిగవపల్లికు చెందిన శ్రీనివాసులు భార్య చెన్నం నాగరాణి తన భర్త శ్రీనివాసులు, అత్తమామలు కాంతమ్మ,చలపతి కలసి అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని,మానసికంగా,శారీరకంగా హింసిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆశా కార్యకర్తలకు వేతనం పెంచాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అనునిత్యం గర్భవతులు, బాలింతలు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించి గౌరవ వేతనం రూ 15 వేలు పెంచుతూ జీఓ తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్యకు ఏఐటీయూసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి వై.పుల్లయ్య, గౌరవ అధ్యక్షులు బత్తల వెంకటరమణ, నాగార్జున, హరికృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ముగిసిన కార్తీక మాసోత్సవాలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులోఘనంగా కార్తికమాసోత్సవాలు ముగిశాయి.పీలేరు బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలోకార్తీకమాసం చివరి సోమవారం నోములు అత్యంత వైభవముగా జరిగినవి. పీలేరు చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు భక్తిశ్రద్ధలతో నోములు నోచుకున్నారు. స్వామి అమ్మవార్లకు ఉదయాత్పూర్వమే రుద్ర, నమక,చమక పారాయణములు, అభిషేక కార్యక్రమములు జరిగినవి. భక్తులకు కర్పూర హారతి దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదములను అందజేశారు.దేవాలయ ప్రధాన అర్చకులు విరూపాక్షం కుమారస్వామి, హరీష్ స్వామి, ప్రణవ్ స్వామి పాల్గొన్నారు.

పాముల కొండయ్యకు డాక్టర్

విశాలాంధ్ర- కె.వి పల్లి: పీలేరు నియోజకవర్గ కెవి.పల్లి మండలం గ్యారంపల్లి గ్రామం, కొత్తపల్లి కి చెందిన విద్యార్థి పాముల కొండయ్యకు శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి దమ్లానాయక్ తెలిపారు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి ఎకనామెట్రిక్స్ విభాగమునకు చెందిన పరిశోధక విద్యార్థి పాముల కొండయ్యకు ఈ డాక్టరేట్ ప్రధానంకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఆర్థిక శాస్త్రం విభాగపు అధ్యక్షులు కృష్ణమూర్తి మార్గదర్శకత్వంలో యునైటెడ్ కింగ్ డమ్ తో భారతదేశ వాణిజ్యం ఎంచుకున్న వస్తువుల యొక్కపరిశోధక విశ్లేషణ అనే అంశం పైన పరిశోధన గ్రంథాన్ని సమర్పించడం జరిగిందని తెలిపారు.

పరిసరాల భద్రత మన భద్రత

విశాలాంధ్ర-కెవిపల్లి : కెవి.పల్లి మండలం జి.కొత్త పల్లి ప్రాథమిక పాఠశాల యందు ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. పరిసరాల భద్రత మన భద్రత,ఆరు బయట దొడ్డి కి అందరికీ అడ్డంకి ,ఆరోగ్యమే మహాభాగ్యం, మరుగుదొడ్ల ను ఉపయోగించండి రోగులకు దూరంగా ఉండండి అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చంద్రశేఖర్, ఉపాధ్యాయు రాలు బి.భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఆవాస్ దివాస్

విశాలాంధ్ర-పెనగలూరు : పెనగలూరు మండలానికి మంజూరైన ఆవాస దివాస్ పక్కా గృహాలకు ఆదివారం ఎన్ఆర్ పురం పంచాయతీ పల్లంపాడులో స్థానిక సర్పంచ్, సంబంధిత అధికారులు భూమిపూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా హౌసింగ్ డీఈ కుప్పుస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఆవాస్ దివాస్ కింద మండలానికి 29 పక్కా గృహాలు మంజూ రయ్యాయన్నారు. ఈ పక్కా గృహాలన్నింటిని వేగవం తంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. పల్లంపాడు గ్రామంలో భూమిపూజ నిర్వహించిన మిగిలిన పక్కా గృ హాలకు కూడా ముగ్గు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఉదయగిరి సుబ్బరాయుడు, హౌసింగ్ ఏఈ హరిప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

రబీ సీజన్‌కు వేరు శెనగ కాయలు సిద్ధం

విశాలాంధ్ర-పెద్దమండెం: ఏ.ఓ కిషోర్ నాయక్ మండలంలో వేరు శనగ కాయలు రబీ సీజన్‌కు ఆర్బీకేలలో అన్ని కేంద్రాలలో సిద్ధంగా ఉన్నాయని సోమవారం తెలిపారు. విత్తన కాయలు కావలసిన రైతులు తమ పట్ట పాసుపుకాలు ఆధార్ మరియు ఫోన్ తమ వెంట తీసుకోరావాలన్నారు. మండలంలో అన్ని రైతు బరోసా కేంద్రాలలో అందు బాటులో ఉన్నాయని కావలసివారు ఆ పంచాయతీ అగ్రి కల్చర్ అధికారులను సంప్రదించి సరైన సమయంలోవిత్తన సుద్ది చేసి కలుపు నివారణకు పెనిడిమితల్ స్ప్రే చేయాలని తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సంబేపల్లె : మండల పరిధిలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహ దారిలోని దేవపట్ల బస్టాండ్ సమీపంలో రోడ్డుపై వెళ్తుండగా గుర్తు తెలియని లారీ ఢీకొని రవీంద్రాచారి (44) మృతి చెందాడు. ఎస్ఐ ఎస్ఎండీ షరీఫ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. దేవపట్ల కస్పాకు చెందిన రవీంద్రాచారి ఆదివారం తెల్లవారుజామున రోడ్డుపై వస్తుండగా గుర్తు తెలియని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అన్నదానం

విశాలాంధ్ర -చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేలి మానవత స్వచ్ఛంద సంస్థ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యా శాఖ కార్యాలయం ఆవరణలో సోమవారం చిట్వేలు మండలం ఎం.రాచపల్లి నివాసి చక్రవర్తుల వరుణ్‌కుమార్‌రాజు కార్తీక మాసం సందర్భంగా యాచకులకు పేదలకు పారిశుద్ధ కార్మికులకు అన్నదాన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిట్వేలి తాసిల్దార్ మురళీ కృష్ణ ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవత సంస్థ ద్వారా అన్నదానం చేసి ఆకలిగా ఉన్నవారి ఆకలి తీరుస్తూ పేదలను ఆదుకుంటున్న సంస్థ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది సురేంద్రరెడ్డి మునిరావుసాయిమానవతా సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక సోమేశ్వర స్వామి దేవస్థానం నందు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు నక్కపల్లి శివాలయం గుండాలకొన శ్రీ కర్మటేశ్వర స్వామి దేవస్థానం నందు ఇతర శివాలయాలు కార్తీకమాసం చివరి సోమవారం సంధర్భంగా స్వామి అమ్మవార్లకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అమ్మవారికి తమలపాకుల తో అలంకారము ప్రత్యేక పూజలు అలంకారాలు నిర్వహించారు. సోమేశ్వం స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి కాయ కర్పూరము సమర్పించి నేతితో దీప వెలిగించి కాయకర్పూరము సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు .

టంగుటూరు సచివాలయానికి తాళం

విశాలాంధ్ర-నందలూరు :: సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువలో వుండేందుకు సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థలను ప్రభుత్వం తీసుకురావడంలో సందేహమే లేదు. కానీ నందలూరు మండలంలో సచివాలయ వ్యవస్థ మాత్రం అధికారుల పర్యవేక్షలో లేదనే చెప్పుకోవాలి. సచివాలయాల సిబ్బంది కార్యాలయాలకు సమయానికి రాకపోవడం, ప్రభుత్వం అందజేసిన యూనిఫాం కోడ్‌ను పాటించకపోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సమయానుగుణంగా అందజేయకపోవడం, సంక్షేమ పథకాలపై సిబ్బందికి అవగాహన లేకపోవడం పట్ల ప్రజలలో సచివాలయాలపై అభద్రతాభావం వుందనే చెప్పవచ్చు. సచివాలయాలకు వెళ్లిన ప్రజలకు సర్వర్లు పనిచేయడం లేదని, సిబ్బంది లేరని, మీ సేవా కేంద్రాలకు వెళ్ళమని సిబ్బందే చెప్పడం పట్ల సచివాలయాలపై ప్రజలు అభద్రతాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు. సంక్షేమ పథాకాల దరఖాస్తు కోసం సచివాలయానికి వెళ్లిన స్థానిక ప్రజలు సచివాలయానికి తాళం వేసి వుండవుండడంతో ఎవరికి చెప్పాలో తెలియక దిక్కు తోచని స్థితిలో వుండిపోవడం జరిగింది. అధికారులను వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో స్థానిక ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండలంలోని సచివాలయ వ్యవస్థను ప్రజలకు చేరువయ్యేలా మెరుగుపరచాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

శివాలయంలో అయ్యప్ప భక్తుల అగ్నిగుండం ప్రవేశం

విశాలాంధ్ర - సుండుపల్లె : సుండుపల్లెలోని శివాలయ ప్రాంగణంలో కార్యనిర్వాహకుడు బెల్లం సంజీవరెడ్డి సారథంలో అయ్యప్పస్వామి మలధారణ భక్తులు సోమవారం రాత్రి అగ్నిగుండం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్పస్వామి మలధారణ గురుస్వాములు చంద్ర శేఖర్, నాగరాజ స్వాముల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప అంబలంపూజలో భాగంగా అగ్నిగుండం ఏర్పాటు చేశారు. సుండుపల్లెలో మొదటి సారి అగ్ని గుండం ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఆలయ శాశ్వత ధర్మకర్త ఎర్రపరెడ్డి అజయ్ రెడ్డి, ఎర్రపరెడ్డి అజంతమ్మలకు బెల్లం సంజీవరెడ్డితోపాటు అయ్యప్పమాలధారులు ఘనంగా సత్కరించారు.

పడిపూజ అయ్యప్ప భక్తులకు ఆరోగ్య రక్ష

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: అయ్యప్ప పడిపూజ అయ్యప్ప భక్తులకు ఆరోగ్య రక్షగా నిలుస్తుందని గురుస్వాములు గంగరాజు, వెంకటేష్ ,నరసింహారెడ్డి, గంగయ్య, పద్మేష్ నాగేంద్ర లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రామాపురం రోడ్డు మార్గం సమీపంలో వెలసిన నామాల గుట్టపై రామాపురం ఎస్సిఐ ఏ.ఎస్.ఐ సంజీవ రాయుడు ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజను గురు స్వాములు ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప భజనలతో నామాల గుట్ట స్వామియే శరణమయ్యప్ప అంటూ మారుమోగింది. మాలలు ధరించిన అయ్యప్ప భక్తులు అయ్యప్ప భజనలతో పరవశించిపోయారు. అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి అష్టోత్తరాలతో పూజాది కార్యక్రమాలు నిర్వహింపజేశారు. కార్తీక మాసం మొదలుకొని అయ్యప్ప జ్యోతి దర్శనం వరకు నామాల గుట్టపై అయ్యప్ప భక్తుల కు అన్ని సౌకర్యాలతో పాటు దాతల సహకారంతో అనునిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని పలువురు భక్తులు గురు స్వాములు హర్షం వ్యక్తం చేశారు. రామపురం ఎస్సిఐ ఏ.ఎస్.ఐ.సంజీవ రాయుడు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. వందలాది మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, మహిళలు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డి హామీ నెరవేరలేదు

- ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వాలి
- మాజీ సైనికులు డిమాండ్

విశాలాంధ్ర - మదనపల్లె : మాజీ సైనికులకు రాజంపేట పార్లమెంటు సభ్యులు ఇచ్చిన హామీ నేరవేర్చలేదని,మా గోడు చెప్పుకోవడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇవ్వాలని సైనిక సంఘం మాజీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సైనికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 8/1లో చేపట్టే అక్రమ నిర్మాణాలకు మున్సిపల్,రెవిన్యూ అధికారులు సహక రించడం దురదృష్టకరమని సైనిక సంఘం మాజీఅధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఉత్తర్వులు ధిక్కరించి నిర్మాణాలు చేపట్టడం జరుగు తోందన్నారు. సైనికులకు కేటాయించిన స్థలంపై కోర్టు కేసులు నడుస్తున్నాయని,ప్రస్తుతం నిర్మాణాలు చేపట్టే వారు కోర్టు ఉత్తర్వులు పాటించడం లేదన్నారు.గతంలో ఇక్కడ పని చేసిన తహసీల్దారు కుప్పుస్వామి కేసు సిఐడికి అప్పగించాలని కోరగా,ప్రస్తుత తహసీల్దారు శ్రీనివాసులు గతంలో పని చేసిన అధికారులు తప్పిదాలను ఎత్తి చూపిస్తూ కోర్టుకు నివేదిక ఇచ్చారని వివరించారు. అనుమతులు లేకుండా మూడు అంతస్తుల భవన నిర్మాణానికి మున్సిపల్ అధికారులు సహకరించడం, ట్యాప్ కనెక్షన్ల ఇవ్వడం,పార్టీ కార్యాలయం ఏర్పాటు జరిగిందని ఇందుకు అధికారులు సహకరించడం జరుగుతోందన్నారు.పేదవాడు చిన్న ఇటుకట్టుకుంటే నిబంధనల పేరిట వేధించే అధికారులు అక్రమ నిర్మాణం పట్టించుకోలే దన్నారు.గత ఎన్నికల సమయంలో ఎంపి మిథున్ రెడ్డి మదనపల్లె బహిరంగ సభలో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలలలో మాజీ సైనికులకు న్యాయం చేస్తామని ప్రకటించిన నేటికి హామి నేరవేరలేదన్నారు.మాజీ సైనికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అపాయింట్మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.మాజీ సైనికుల సమస్యలు చెప్పుకోవడానికి సమయం కేటాయించాలని కోరారు.ఆర్టీసీ బస్టాండ్ వద్ద సైనిక భవన్ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయని వివరించారు.సైనిక్ భవన్ నిర్మించడానికి త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని ప్రకటించారు.ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ యూసుఫ్, సెక్రెటరీ రాయుడు, ట్రెజెరర్ ప్రతాప్ రెడ్డి,సభ్యులు ఎం.వి.రెడ్డి,వెంకటస్వామి,మూర్తి,భాస్కర్, సహదేవ రెడ్డి, పద్మావతి, రామలక్ష్మి, రెడ్డి సునీత, వెంకటరమణ,దీపక్,లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ నేలమల్లేశ్వర స్వామి కుంబాభిషేకం

విశాలాంధ్ర- నిమ్మనపల్లె: మదనపల్లి నియోజకవర్గంలోని ప్రసిద్ధ శైవాలయం తవళం గ్రామంలోని శ్రీ యోగ నేలమల్లేశ్వర స్వామి కుంభాభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది కార్తీక మాసంలో చివరి సోమవారం శ్రీ నేలమల్లేశ్వర స్వామికి కుంబాభిషేక మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా సోమవారం ఆలయ పూజారులు సాంప్రదాయ బద్ధంగా, ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు, ముఖ్య అతిథులతో కలిసి, కుంభాభిషేక వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఉదయం స్థానిక కుమార స్వామి నది నుంచి, అభిషేక జలాలను మేళ తాళాలు డప్పు వాయిద్యాలతో కోలాహలంగా ఊరేగింపుగా, ఆలయ ఆచారాలను పాటిస్తూతెచ్చారు. అనంతరం పవిత్ర జలా ల తో మూల విరాట్ ను అభిషేకించారు. అభిషేక జలంలో శ్రీ నేలమల్లేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. అభిషేకానంతరం స్వామివారికి విశేష అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసి కె ప్రమీలమ్మ, మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ బురుజు రమణారెడ్డి హాజరయ్యారు. ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు గోపాలకృష్ణ రవి శంకర, గంగాధర,కుంబాభిషేక మహోత్సవాన్ని పర్యవేక్షించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మదనపల్లె ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసు లను నడిపారు. రాటకొండ బాబు రెడ్డి, శంకర భాస్కర, ఆర్.జె వెంకటేష్ , రామినేని జయరాం నాయుడు, మాజీ చైర్మన్ మేష రామకృష్ణ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

రెండు స్కూటర్లు ఢీ- ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రామాపురం : కర్నూల్ - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోనే రామాపురం మండలం గువ్వలచెరువు సమీపంలో గల హరిజనవాడ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో రెండు స్కూటర్లు ఢీకొని రామకృష్ణ, వెంకటసుబ్బయ్యలకు తీవ్రగాయాలైనట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు..లక్కిరెడ్డిపల్లి మండలం యనమలోల పల్లె చెందిన రామకృష్ణ పొలతల నుంచి ఇద్దరు రామకృష్ణ వెంకటకుమార్ లు స్కూటర్ లో వస్తుండగా మార్గమధ్యంలోకి రాగానే గువ్వల చెరువు హరిజనవాడ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న స్కూటర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రామకృష్ణకు వెంకట్ కుమారులకు తీవ్ర గాయాల య్యాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మెరుపు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

4న మదనపల్లెలో ముస్లింల ఆత్మీయ సమావేశం

- ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర - మదనపల్లె : అణగారిన ముస్లిం మైనారిటీల సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు ముస్లిం ఐక్యవేదిక తోడ్పాటు అందిస్తుందని ముస్లిం ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు నజీర్ అహమ్మద్ పేర్కొన్నారు.ఆదివారం ప్రెస్‌క్లబ్ నందు ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిసెంబరు 4న మదనపల్లెలో నిర్వహించే ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర స్థాయి సమావేశం పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం ఐక్య వేదిక రాష్ట్రస్థాయి ఆత్మీయ సమావేశం డిసెంబరు 4వ తేదీ మదనపల్లె పట్టణంలోని రాధాక్రిష్ణ కల్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయిలోని ముస్లిం మతపెద్దలు విచ్చేసి తమ అమూల్యమైన సూచనలు సలహాలు అందిస్తారని తెలిపారు.ముఖ్యంగా ముస్లింలో ఐక్యత లోపం కారణంగా రాజకీయ పార్టీలు తమ స్వార్థానికి వాడు కుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ముస్లింలు ఇప్పటికీ దుర్భర జీవనం గడుపు తున్నారని వారి ఆర్థిక,సామాజిక స్థితిగతులు మారాలంటే ఐక్యతతోనే సాధ్య మన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్నిప్రాంతాలలో ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో అవగాహన,ఐక్యత సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ముస్లిం ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు అలావుద్దీన్,అధ్యక్షుడు జాఫర్,అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్,సంయుక్త కార్యదర్శి సయ్యద్ నూర్,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు అన్వర్,నజీర్ బాషా,జిల్లా మహిళ అధ్యక్షురాలు సయ్యద్ మెహతా,రాష్ట్ర సలహాదారు మస్తాన్ వలి,ఫయాజ్,రెడ్డి సాహెబ్ పాల్గొన్నారు.

మాండవ్య నది పరివాహక ప్రాంతాల్లో సేఫ్టీ వాల్ ఏర్పాటు చేయాలి

- స్థానికులతో సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి పట్టణం 32,33,వార్డుల్లో మాండవ్య నది పరివాహక ప్రాంతాల్లో సేఫ్టీ వాల్ ఏర్పాటు చేయాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానికులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాండవ్య నది పరివాహక ప్రాంతాల్లో వర్షాలు ఎక్కువగా వచ్చినప్పుడు వరద నీకు ఆ ప్రాంతాలలో నివసిస్తున్న ఇళ్ళలోకి వస్తుంటాయని, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని,వరదలు వచ్చినప్పుడు పాలకులు అధికారులు వచ్చి సేఫ్టీ వాల్ బ్రిడ్జ్ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి పోతున్నారే తప్ప ఆచరణలో సాధ్యం కాలేదు. ఆ ప్రాంత ప్రజల పిల్లలు చదువుకోవడానికి పాఠశాలలకు పోవడానికి వీలుగా దారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి,మాండవ్య నది పరివాహక ప్రాంతాల్లో సేఫ్టీ వాల్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో స్థానికులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని సీపీఐ ఆధ్వర్యంలో ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సుమిత్ర,నాయకులు పుల్లయ్య, శ్రీనివాసులు,నరసింహులు, హరికృష్ణ, నాగమ్మ, మగ్రాజు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్ననాటి నుండే విద్యార్థులందరూ చట్టాలపై అవగాహన పెంపొందిం చుకొని సామాజిక స్పృహ, మానవతా విలువలతో మెలగాలని న్యాయవాది ప్రభాకర్ రెడ్డి కోరారు. సోమవారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "చట్టం-న్యాయం" పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని రకాల రుగ్మతలు నెలకొం టున్నాయని వాని ద్వారా నైతిక విలువలు పతనమవుతున్నాయన్నారు. విద్యార్థులందరూ తమ చుట్టూ సమాజంలో జరిగే సంఘటనలను నిశితంగా పరిశీలించాలన్నారు. దురలవాట్లకు దూరంగా ఉండి అంకితభావం, క్రమశిక్షణతో కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు , పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి భావిభారత పౌరులుగా ఎదగాలన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సమాచార హక్కు చట్టం మనదేశంలో అమల్లోకి వచ్చిందన్నారు. చట్టం, న్యాయం, సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, ఎఫ్ఐఆర్ వంటి లీగల్ విషయాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధాన మిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు మార్ల ఓబుల్ రెడ్డి , పూజారి రామయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డు వాలంటీర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పురపాలక సంఘం కార్యాలయం నందు సోమవారం మున్సిపల్ కమిషనర్ రాంబాబు అధ్వ ర్యం లో వార్డు వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ రాంబాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం వాలేంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. వాలంటరీ పోస్టులకు మొత్తం 24 మంది దరఖాస్తు చేసుకున్నారని అందులో హెజరైన 22 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి వారి సామర్థ్యాలను తెలుసుకోవడం జరిగింది అన్నారు. పురపాలక సంఘానికి సంబంధించి పలు అంశాలను అభ్యర్థులతో ప్రశ్నించి,వారి సర్టిఫికేట్ లను నిబంధనల ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున పాల్గొన్నారు.

ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నాగిరెడ్డి ఎన్నిక

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అన్నమయ్య జిల్లా కన్వీనర్ గా జెపి.నాగిరెడ్డి ని రాష్ట్ర ఏబీవీపీ నాయకులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చినందుకుగాను రాష్ట్ర శాఖకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. 2015 నుంచి ఏబీవీపీలో పనిచేయడం జరిగింద న్నారు. పెండింగులో ఉన్న స్కాలర్ షిప్స్ సమస్యలపై, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధికఫీజులపై, నిరుద్యోగుల సమస్యలపై యూనివర్సిటీ సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఏబీవీపీ సంస్థాగతంగా బలపడే విధంగా కృషి చేస్తానాని అన్నారు జిల్లా కన్వీనర్ ఎన్నికైనందుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభిలాష్, సాయి,అంజాద్ ,మంజు, యశ్వంత్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తుగా మారిన డీఈఓపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ కేంద్రంలో స్పందన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఐఎఫ్ఎస్ నాయకులు అన్నమ య్య జిల్లా డీఈఓ పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని లిజాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారి కి వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి శెట్టిపల్లి సాయి కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజు నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు పలుమార్లు డిఇఓ దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు శని ఆదివారాల్లో తరగతులు నిర్వహించ కూడదని,నిబంధనల మేరకు స్కూల్ టైమింగ్స్ ఏ ప్రైవేట్ స్కూల్ ళ్ల యాజమాన్యాలు అమలు చేయడం లేదని, దీనిపైన అనేకమార్లు డీఈవో, స్థానిక ఎంఈఓ లకు ఆర్జేడి వెంకట కృష్ణారెడ్డి కి చెప్పినప్పటికీ ఎటువంటి స్పందనలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డీఈవో ఇప్పటికైన శాఖ పరమైన చర్యలు తీసుకొనీ ప్రభుత్వ నిబంధనలను అమలు జరిగే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పక్రుద్దీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాడిఆవుల్లో విజృంభిస్తున్న లంపీ స్కిన్ వ్యాధి

- కన్నీటి సుడిగుండంలో పాడిరైతుల కష్టాలు

విశాలాంధ్ర - రామసముద్రం : అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గం,రామసముద్రం మండలంలో పాడిఆవుల్లో చాపకింద నీరులా లంపి స్కిన్ వ్యాధి విజృంభిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో కన్నీటి సుడిగుండంలోపాడి రైతులు కష్టాలు పడుతున్నారు.మండలంలోని కేసిపల్లి పంచాయతీ,గుంత ఎంబాడి గ్రామంలో 22 ఆవులకు ఈ వ్యాధి శోకడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా మాలేనత్తం,ఉప్పునెల్లి గ్రామాలలోనూ లంపిస్కిన్ వ్యాధి తన విశ్వరూపాన్ని చూపుతోంది.మండలంలో మరికొన్ని గ్రామాలలోనూ వ్యాధి ఉన్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం మంది పాడి ఆవులు,పాల ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు.తమ జీవనాధారమైన పాడి పశువులు ప్రాణాంతక వ్యాధి సోకి తమ కళ్లముందే అవి మరణిస్తుంటే బతికేదిట్టా అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు.ఇప్పటికైనా పశు వైద్యాధికారులు,సిబ్బంది స్పందించి వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని మండలంలోని పాడి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

4 మదనపల్లెలో ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ముస్లింల సదస్సు

విశాలాంధ్ర -మదనపల్లి: అణగారిన ముస్లిం మైనారిటీల సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు ముస్లిం ఐక్యవేదిక తోడ్పాటు అంది స్తుందని ముస్లిం ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు నజీర్ అహమ్మద్ పేర్కొన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్ నందు ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిసెంబరు 4 న మదనపల్లెలో నిర్వహించే ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర స్థాయి సమావేశం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమావేశం డిసెంబరు 4 వ తేదీ మదనపల్లె పట్టణంలోని రాధాక్రిష్ణ కల్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయిలోని ముస్లిం మతపెద్దలు విచ్చేసి తమ అమూల్యమైన సూచనలు సలహాలు అందిస్తారని తెలిపారు. ముఖ్యంగా ముస్లింలో ఐక్యత లోపం కారణంగా రాజకీయ పార్టీలు తమ స్వార్థానికి వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింలు ఇప్పటికీ దుర్భర జీవనం గడుపుతున్నారని వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులు మారాలంటే ఐక్యతతోనే సాధ్యమని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో అవగాహన, ఐక్యత సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు అలావుద్దీన్, అధ్యక్షుడు జాఫర్, అధికార ప్రతినిధి ఖలిల్ సయ్యద్, సంయుక్త కార్యదర్శి సయ్యద్ నూర్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు అన్వర్, నజీర్ బాషా, జిల్లా మహిళ అధ్యక్షురాలు సయ్యద్ మెహతా రాష్ట్ర సలహాదారు మస్తాన్ వలి, ఫయాజ్, రెడ్డి సాహెబ్ పాల్గొన్నారు.

2024లో జగనే సీఎం కావాలి: సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: 2024లో జగనే సీఎం కావాలని పీలేరు సర్పంచ్, ఉమ్మడి జిల్లా అభివృద్ధి సలహా మండలి సభ్యులు హబీబ్ బాషాపేర్కొన్నారు. షాదిదేశంలో హెూలీ సిటీ మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కఠిన కరోనా కాలంలో కూడా ఆర్థిక లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కేంద్ర సహాయం లేకుండా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని తెలిపారు.2024లో రానున్న ఎన్నికలలో మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి లు 2024లో అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికార పీఠమెక్కి రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మదిన వద్ద పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా ప్రత్యేకంగా ప్రార్థించినట్లు అక్కడినుండి చరవాణి ద్వారా విశాలాంధ్రకు తెలిపారు.

కె.వి పల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ

విశాలాంధ్ర-కె.వి పల్లి : పరిధిలో నీ కె.వి పల్లి గుండ్రే వారి పల్లి, జాండ్రపేట, ఎంవి పల్లి, ఊరమాదిగపల్లి అంగన్వాడీ కేంద్రంలను తనిఖీ చేశారు. పిల్లల గ్రోత్ పరిశీలించారు, గర్భవతులకు బాలింతల వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్ ను పంపిణీ చేశారు అనంతరం ఊరమాదిగపల్లి అంగన్వాడీ కేంద్రంనకు నూతన భవనము మంజూరు ఐనందున భవనిర్మానానికి ప్రభుత్వం కేటాయించిన స్థలమును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాజమ్మ, సూపర్వైజర్ పి. స్వర్ణ, మండల సర్వేయర్ హరి, ఎం వి పల్లి విఆర్ఓ ,అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన డ్రైవర్‌కు సన్మానం

విశాలాంధ్ర -నిమ్మనపల్లి : అత్యవసర సమయంలో ఉత్తమ సేవలు అందించిన 108 అంబులెన్స్ వాహన డ్రైవర్‌ను నిమ్మనపల్లి ఎస్ఐ ఫాతిమా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ జ్ఞాపకార్థ దినోత్సవం సందర్భంగా అత్యవసర సమయాల్లో తక్షణం స్పందించిన వారిని గుర్తించి ఘనంగా సత్కరించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ప్రమాద సమయాల్లో బాధితులను తక్షణం కాపాడటం,వెంటనే బాధ్యతలను ఆసుపత్రికి తరలించడం, వారికి వైద్య సేవలు అందించడం,పోలీసులకు తక్షణ సమాచారమివ్వడం వంటి వాటిలో ఉత్తమ సేవలు అందించిన నిమ్మనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 108 అంబులెన్స్ వాహనం డ్రైవర్ విధులు నిర్వర్తిస్తున్న సూరిని ఎస్ఐ ఫాతిమా,సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్లో దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ నవయుగనాథ్, కానిస్టేబుల్ శివ,రామచంద్ర పాల్గొన్నారు.

రెడ్డి సామాజిక వర్గాన్ని బలోపేతం చేస్తాం - గుండు మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-నందలూరు : రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా ప్రచార కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా నందలూరు మండలం కుమ్మరపల్లి గ్రామానికి చెందిన గుండు మల్లికార్జున రెడ్డి సోమవారం నియమితులయినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గుండు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రెడ్డి జాతి సమస్యల పట్ల, రెడ్డి సామాజిక వర్గ ఐక్యత కోసం అన్ని విధాల చేయూతనిస్తూ వారి సమస్యల కోసం కృషి చేస్తానని అన్నారు. మండలంలో రెడ్డి జాతిని బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. తనకు పదవి రావడానికి కృషిచేసిన అధ్యక్షులు యర్రపరెడ్డి సురేంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఝురికోన ప్రాజెక్టు కాల్వలు పూర్తయ్యేనా...?

సాగునీటి కోసం రైతులఎదురుచూపులు

విశాలాంధ్ర-సుండుపల్లి : కరువు ప్రాంతమైన మండల రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో బాహుదా నది పరీవాహక ప్రాంతం ఎగువ భాగమైన ఝురికోన ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారు పది సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికి సాగు నీటి కాలువల నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టు ఏదైనా రాష్ట్రంలో ఉందంటే అది ఝురికోన ప్రాజెక్టు అని చెప్పొచ్చు. ప్రాజెక్టు పూర్తి అయినప్పటి నుంచి పది సంవత్సరాల్లో పూర్తిస్థాయిలో నిండి మొరవ రావడం ఒక్కసారి మాత్రమే దీంతో ఆ ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న ఆయకట్టు దారులు ఎంతో సంతోషపడ్డారు. ఇక తమ పొలాలు బీళ్ళు పెట్టవలసిన అవసరం లేదని కలలు కన్నారు. అయితే వాళ్ళు కన్న కలలు కలగానే మిగిలిపోయాయి. కాలువలు ఊసే లేకపోవడంతో వాళ్ల పొలాలు బీళు గాన్నె మిగిలిపోయాయి. ఈ ప్రాజెక్టు కాలువలు పూర్తయితే సుమారు పదివేల ఎకరాలు సాగవుతుంది. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఝురికోన ప్రాజెక్టు నిండు కుండలా మారింది అయితే ఇప్పటికైనా నీటి కాలువల పనులకు మోక్షం ఎప్పుడొస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. కరువంటే టక్కున గుర్తుకొచ్చే ప్రాంతం ఏదైనా ఉందంటే రాయలసీమ అందులో బాగా వెనుకబడిన ప్రాంతం సుండుపల్లి అని చెప్పొచ్చు రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం చిత్తూరు జిల్లాలోని కెవిపల్లి మండలాలకు తాగునీరు సుండుపల్లె మండల రైతులకు సాగునీరు తాగునీరందించే లక్ష్యంగా నిర్మించిందే ఝురికోన ప్రాజెక్టు అని ప్రాజెక్టు 0.75 టిఎంసిల నీటి సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును 2006 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి, దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రారంభించారు 2010 నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యింది జరుగుతున్న ప్రాజెక్టు కట్టి పది సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఈ ప్రాజెక్టు సాగునీటి కాల్వలు లేక ఆయకట్ట రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదు సుండుపల్లి మండలం సంబేపల్లి మండలాలకు కలిపి పది వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యంతో తొలుత ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు అదేవిధంగా ఎత్తిపోతల పథకం ద్వారా రాయచోటి పట్టణానికి త్రాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వ విప్ రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రతిపాదనలు పంపడంతో వెంటనే మంజూరు కావడం జరిగింది. ఇదిలావుంటే రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి గత తొమ్మిది సంవత్సరాలుగా హామీలకే పరిమితం కావడం గమనార్హం.

కాలువల నిర్మాణం ఎప్పుడో ...?

అప్పటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు మొదలైన ఆయన మరణం తర్వాత ఈ ప్రాజెక్టును పట్టించుకున్నవారు లేరన్న విమర్శలు ఉన్నాయి. 2009 లో ముఖ్యమంత్రి అయినా రోశయ్య కాలువ నిర్మాణం పనుల సర్వే కోసం పదిహేడు కోట్ల విడుదల చేశారు అప్పట్లో సర్వే పనులు కూడా పూర్తిచేశారు. అయితే కాలువల వ్యయం పెరగడంతో ఇప్పటికీ కాలువల పనులు మొదలు కాలేదు. రోశయ్య అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోగానే ఝురికోన ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం పూర్తిగా మారిపోయింది. కాలువలు ఊసే లేకుండా ఈ ప్రాజెక్టు నుంచి పీలేరు నియోజకవర్గానికి సాగునీళ్లు పేరుతో తీసుకెళ్లిపోయారు. దీంతో ఝురికోన ప్రాజెక్టు పైన రైతులు ఆశలు వదులుకున్నారు. అయితే 2014 ఎన్నికలకు ముందు ఈ ప్రాజెక్టు నుంచి సుండుపల్లె మండలానికి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అయితే కరవుతో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా ఈ ప్రాజెక్టు గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు ఐదు సంవత్సరాలు గడిచిపోయి ఈ ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణం జరిగితే సుండుపల్లి మండలంలోని రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. మండలంలో చాలాగ్రామాలలోని చెరువులకు నీళ్లు ఇవ్వడంతో పాటు త్రాగునీటి పథకాలను ఏర్పాటు చేసుకోవచ్చు తమ ప్రాంతానికి కాల్వల ద్వారా నీటిని అందించాలని సుండుపల్లి మండల రైతులు ప్రజలు కోరుకుంటున్నారు.